విశాలాంధ్ర వారపత్రిక

ఆదివారం సంచిక

నిక

కదలని కలం

నిష్టల వెంకట రమణమూర్తి

[illegible]ప్రతిభ్రత్తిం దొరకక్క అవస్థపడు [illegible]న్నారు కథకుడు ఎగుకు కథ [illegible]యలేకపోతున్నాడో అర్థంకాకపోయి [illegible]తనికి. తనలాగే బాధపడే [illegible]వకులు చాలామంది వున్నారని [illegible] (అయితే వారికీ తనకీ చాలా [illegible]ంవుంది ఎలాగో అలాగ [illegible], రచయితల మనిపించుకుంగా [illegible] ఉబలాటు పడిపోతారు తను [illegible]రశాలోకమరతా గుర్తించిన పెద్ద [illegible]కథకుడు. ప్రజా జీవితం వ్యక్తంచేసే [illegible]తిగా కథలన్నీ పెద్ద సాంఘిక విస్త[illegible]న్ని రేపేద్దామని సర్వత్రా మథన [illegible]డిపోతాడు వారో పనిమాలిన [illegible] పెట్టు కథో, ప్రేమకథో యింతకు [illegible]ర్వాయి అచ్చయిన వాటిని చేర్చుమార్చి [illegible]టీ కొట్టయినాసరే అల్లేసి అసభ్య రచనల్ని మాత్రమే ప్రచురించుకునే ఒక పత్రికకు పంపేసి తమ జీవితంలో ఓ పెద్ద ఘనకార్యం చేసినట్లు సంతృప్తి పడిపోతారు.

ఇంకా ఆ సూత్రం తెలిసి తేటలు లేనియువకబ్బందం కథావస్తువుకొరకు కథవ్రాయటానికి తాను పడే ప్రయా[illegible]సను భార్య భోజనానికి లెమ్మందనో, [illegible]పంటాడు ఏడ్చాడనో లేక పెన్నులో సిరాలేదనో కారణాలు చెప్పి చిలకలు పలకలు కల్పించి కథగా రూపొందించే స్తారు ఈ విధంగా చేసేవారు సర్వ సాధారణంగా ఏస్కూలు కర్వాళ్లో అయివుంటారని అతని గట్టి నమ్మకం ప్రస్తుతం తనూ వారి పరిస్థితిలోనే వున్నాడాయె ఏదో చెప్పుకోద్గ కథ వ్రాసి తనకూ వారికీవున్న వ్యత్యాసాన్ని, కథకుడిగా తనకున్న పేరును నిరూపించుకొని తీరాలి.

ఇంతకూ అతను వ్రాయక పోయి నందువల్ల ఎవరి కొంప మునిగి పోయిం దని అడుగుతారు ఎవరిదో కాదు, తన కొంపే మునిగనుతుంది. కథకుడు కాబట్టి మాత్రమే కాదు, డబ్బుకోసం కూడా వ్రాస్తాడు డబ్బు కోసం వ్రాయకపోతే పొట్టగడవదు డబ్బు పుచ్చుకొని నేటప్పుడు చచ్చుకథలు వ్రాస్తే [illegible]పుడమేమేడేసింది ఆశయా [illegible]లేనటువంటివి ఒకటో రెండో మిగిలి పోయాయని ఈపాటికి గ్రహించే వుంటారు. అసీకాక రహస్యమైన ఆర్థిక విషయం కూడా వుంది నాసిరకం కథలకు డబ్బెడిస్తాడు కనక ?

ఆలోచిస్తున్నా డతడు. సంపాద కుడు వ్రాసినలేఖ చేతుల్లోవుంది ఈ రోజుకథవ్రాసితీరాలి. ప్రేమకథలుతను వ్రాయడు. ప్రశస్తమైన జీవిత ఘటియలను విజ్ఞాన శూన్యమై, అగ్గరహితమై అభత్యాలైన పిచ్చి వ్రాతలక్రింద వెచ్చించటం వ్యక్తిలో దౌర్బల్యాన్ని సూచిస్తుం దని అతనిలోని పరిపూర్ణతకు ఆటంకమైన లోపమని భావిస్తాడు ప్రేమ కథలు కాదుకదా ప్రేమలోనే తనకు నమ్మకంలేదు ప్రేమంటే ఎన్ని జన్మ లకూ తనకు అర్థంకాదని ఎప్పుడో నిశ్చయం చేసుకున్నాడు. అతని జీవి తంలో ఎందరో అమ్మాయిలు కారపడ్డారు వారిలో ఏ ఒక్కతెనూ ఆమె రూపు రేఖల్ని బట్టిగాని పరిచయాన్ని బట్టిగాని ప్రేమించానన్నే భావం కాని, పెండ్లి చేసుకుందామనే అభిలాషగాని తన కన్నడూ కలగలేదు ఒకవేళ కలిగినా దానిని ప్రేమక్రింద స్వీదించటం తప్పంటాడు

కాలేజీలో చదివేటప్పుడు ఓ ధన వంతుడి కూతురు తనను ప్రేమించా నన్నది. ఎందుకన్నాడు తను ఆమె తన గుణగణాల్ని ప్రశంసించింది తన కంటే అధికుడైన మగాడు ప్రపంచంలో మరెవ్వడూ లేడంది. వివాహం చేసు కుంటే తన తండ్రి డబ్బుతో భోగ భాగ్య విలాసాలు పొందుతూ దర్జాగా ఆనందంగా కాలం గడపవచ్చునది వివాహమున్నా, ప్రేమన్నా తనకుగల నిస్పృహమైన అభిప్రాయాలకు ఆమె భావం తీవ్రమైన ఆఘాతం కలిగించింది ప్రేమంటే ఏమిటిఅని అడిగాడు నిగ్గు పడ్డది ప్రేమలో తనకేవిధమైన నమ్మ కములేదనీ, తనభావాలకు అనుగుణంగా వుండే ఏ స్త్రీనైనా తను భార్యగా పొం ది సమానమైన అనురాగంతో మాడగలననీ, ఆమెనుండి అటువంటి అనురాగాన్నే వాంఛిస్తాననీ తెలియ జేశాడు ఈ అనురాగానికి మించిన వేరు ప్రేమకు తను విలువ నివ్వలేదనీ, అభిప్రాయాలే ఆమెను వివాహమాడ టానికీ తనకు ఎటువంటి అభ్యంతరం లేదనీ స్పష్టపరిచాడు.

పాపం జడుసుకుంది. భావపూరిత మైన ఆ మాటలను ఆవంతకూడా గ్రహించలేదు. ఆమె అభిమానం దెబ్బ తిన్నది వలచివచ్చినందుకు ఇట్టిం పు ప్రేమమాపి లాలించి చేరదీసి ముద్దిస్తా డని భ్రమపడి పరాభవని పడింది అవ మానం అప్రతిభురాలైనందుకు విచారం పైకొని కృంగిపోయింది "స్వార్థాన్ని కాలదన్నే బడుద్దాయి"అని రోషంతో వెడలిపోయింది సుకుచిత్తమైన ఆమె బుద్ధికి అందని భావాలూ గంభీరమైన పదజాలం ప్రయోగించి ఆ అమాయకు రాలి హృదయాన్ని గాయంచేసి తన అవి వేకతను మాత్రమే చాటుకున్నాడు కానితనేమీ విచారించలేదు పూర్వం లాగేనిశ్చింతగా గడిపేస్తున్నాడు. అటు తర్వాతకూడా శ్రీ తన జీవితంలో ప్రవే శించలేదు ఆస్తిపాస్తులు లేనందున ఎవరూపిలిచి పిల్లనివ్వలేదు ఇతడు కోరి పెళ్ళికూలేదు చాలామంది మేధావులు బొత్తిగా పనికిరాని వాడిక్రింద జమ కట్టారు అందుకే కథలు వ్రాస్తాడు

ప్రేమ కథలుకే తనకోవిధమైన అసహ్యతకూడావుంది. పదహారేళ్ళ కుర్రవాడు ఒకసారితను వ్రాసిన కథను అచ్చులో చూపించాడు తరుచుఘారం రెండుసార్లు వెలిగించినవాడు తనో కథ కట్టయగానూ ఓ పెద్ద లేడీడాక్టర్ను ప్రేమించినట్లూ బూతులు బండ నొక దానిని వ్రాసి, ఫోటోలతోసహా అచ్చు యిన అందమైన కథల ప్రతికను చేతిలో పెట్టాడు. తనకు నవ్వాలో ఏడవాలో తెలియక "బాగుందిలే" యని పంపే శాడు సాహిత్యానికిగాని సంఘానికి గాని ప్రేమకథలు ఎటువంటి సహాయం చేయవని అతని విశ్వాసం

కాలం పరుగిడుతోంది కాని కలం కదలిక చూపదు. సంపాదకుడి లేఖ హెచ్చరిస్తోంది గడువు గడిచిపో తూంది తన ఆశయాను గుణంగా ప్రజాజీవితంలోని సామాన్య సంఘటన నొకదానిని కథావస్తువుగా ఎందుకు గ్రహించరాదు ? వ్రాయటానికి మాత్రం ఆకలి, అస్పత్రి, దైన్యం, దారిద్ర్యం, శ్రమలు, చావులూ తిప్పు మన ప్రజా జీవితంలో మిగిలిన విశిష్టత ఏముంది, కనక ? నేటి పత్రికలూ, పుస్తకాలు అసలే ఈ విషాదాంత దృశ్యాలతో నిండి పోయి వున్నాయి కనకలాది మన యువరచయితలు తమ శక్తిని ధారపోసి చిత్రించే దుర్గంధ భూయిష్టమైన వ్యభిచారంగా నిరాశ వీరిని ఆక్రమించి, ఆవరించి, హృదయాలను కృంగదీసి కూర్చుంది వారిమాటల్లో, చేతల్లో, ప్రతి కదలికలో వ్యక్తంచేసే దీ ఈ వైరాగ్యమే. వారి జీవ సర్వస్వం పై బరువుగా వాలిన ఈ పీడక ప్రజలను సమీకరించి పోరాడే ఉత్సా హం, శక్తి సాహసాలను మచ్చుకు లేకుండా మాడిచేస్తోంది తామునేసే అభ్యుదయ రచనల్లో గానంచేసే ఈ ప్రజా జీవితం వాస్తవానికి ఎవరిని చేర తోంది ?

పావగాపెట్టి పత్రికకొనే శక్తిగాని, అక్షర జ్ఞానంకాని క్రమజీవికి వున్నట్ల యితే, అతని గురించి కవనమల్లే అవు సరం పిసరంత కూడా లేదు. పగలంతా ఆఫీసులో చేసిన చాకిరీ చాలక, ప్రొద్దుటా రాత్రి హోటళ్ళకు కూడా చేసే మధ్యశరీరగతి గుమాస్తా కొనే పత్రిక తీరిక చిక్కిన కొద్దికాలంలో భార్యా బిడ్డలను తప్పించుకొని కులాసా కోసం వెళ్ళే సరికి ఎదురుగా తాటికాయలంలేని అక్షరాలతో "భగ్న జీవితం", ఆ "ఆలి మంటలు", "వ్యథిత హృదయాలు" వగైరా వగైరా కథానికలు, బిచ్చగాళ్లపై గేయాలు, "కొరియా స్మశాన వాటిక", మలయా మరఫిరంగులు", "మధ్య ప్రాచ్యం దృశ్యం" సంపాదకీయాలు. ఉల్లాసానికి తావేది ? విలాసానికి విలువేది ?

నలుపైపుచుట్టుముట్టి దహించే అగ్ని జ్వాలల్లో కలభంలాగ యిరుక్కొని వినోదం కోరటం, టూత్ పేస్టుకోసం చిరునవ్వు నవ్వడం మాత్రం ఆచరణ సాధ్యమా ? ఆ విధంగా చేయటం క్రూరత్వాన్ని పోలాన్ని ప్రదర్శించడా ? నవ్వటం చేతగాని వాడివి విచారించటం వికృతమనేవాడివి నీ ప్రజలు నరకయా తనల ననుభవిస్తూవుంటే నిశ్చింతగా కళ్ళు మూసుకొని కూర్చోటం మాత్రం దోషం కాదా ? మరి ఏం చేయాలి ? ఎటు పోవాలి ? వారి విముక్తికోసం తనిచ్చే సందేశాన్ని సాహిత్యంద్వారా ఏ మేరపంగా అందించగలడు ? వారికే విధంగా చేయతుంది ? వారిలో ఆశలను చిగిర్చి స్థైర్యతను ఏ విధంగా సాధించ గలడు ?

ఆలోచిస్తున్నాడతడు "పో, ప్రజలే నీ గమ్యస్థానం వారి గురించే వ్రాయి వారినే సంబోధించు. వారినుండే ఉత్తే జాన్ని ఉత్సాహాన్ని గ్రహించు నీ వార్తలను వారికీవిధంగానే అందించ ప్రయత్నించు వైఫల్యాన్ని పరిగణించకు ప్రయత్నించి జయాన్ని పరిగ్రహించు" ఆత్మప్రబోధం జరిగిన బోధిసత్వుడులా నిశ్చయం చేసుకున్నాడు నమ్మకంగా కలం నీరాలో ముంచాడు అరగంట నుండి ఆకలని అరుస్తున్న బిచ్చగాడి గొంతు అక్షణంలో మాత్రమే వినిపిం చింది. వాడి జీవితం వాడి సుఖే తెలుసుకుందామన్న అభిలాష కలిగింది.

"ఎన్నాళ్ళనుండి బిచ్చమెత్తు తున్నావ్ ?"

పుట్టిన కాడ్నుంచి" ఎన్నాళ్ళనుం చైతే నీకేం అన్నట్లు ధ్వనించింది

"మీ నాన్నకూ ఇదే వృత్తా ?"

"ఆఁ. ఆకలవుతోంది బిచ్చం పెట్టిం డండయ్యా" జ్ఞాపకం చేశాడు

"నీకు పెళ్ళయిందా ?" కాస్ ఎగ్జామినేషన్ చేస్తున్నందుకు నిగ్గు పడుతూ అడిగాడు వాడికి కోపం వచ్చినట్లుంది

"పెళ్ళి అయింది పిల్లలూ పుట్టారు. కాకపోతే ఇంకా అడుక్కోనేదెందుకు? ఎప్పుడో చెప్పా దూకేవాణ్ణి" అన్నాడు జోలె ముక్కుదగ్గరకు తెచ్చేస్తూ.

"అబ్బాయ్, చూడు నీకు అన్నం పెట్టటానికి శుద్ధబ్రహ్మచారిగాడిని డబ్బులివ్వటానికి జేబులో దమ్మిడీ లేదు నీ జీవితం గురించిగాని, దానిలో ముఖ్యవిశేషాల్నిగాని చెప్పి నట్లయితే కథ వ్రాయగలను కావలిస్తే నీకు చదివి వినిపిస్తాలే"అన్నాడు

"హుం కథైపోయింది బ్రతుకు ఈ పాటికి పదిన్నర తిరిగేవాణ్ణి" కాలం వృథాచేసినందుకు గొణుగుతుం టూ జోలెముడిచేసుకొని కదలిపోయాడు

"ఈ పొగరుబోతు గురించి ఏముంది వ్రాసుటానికి" నిట్టూర్చాడు కథకుడు.

"ఏమోయ్ నీమీద కథ వ్రాస్తాను కానీ, నీజీవితంలో విశేషాలేమైనా చెబుతావా?" అడిగాడు వడిగా పోతూన్న ఫాక్టరీ కూలీని రెక్కబట్టి కొని ఆపి

"మరేమీలేదు. నీ సంగతేమిటి, ఏమి చేస్తావ్, పెళ్ళయిందా? ఆస్త్ర త్రికి ఎప్పుడైనా వెళ్ళావా, ఎందుకు వెళ్ళావ్ ? మీ అమ్మనాన్నా పడ్డ కష్టాలు, పాట్లు ఎలా గడుస్తోంది !!"

"ఆఁ గడవకేం? మహారాజులా గడు స్తోంది. గొప్పగా పిలిచి అడిగేవ్. మూడు రోజుల్నుండి ఇంట్లో అంతా పస్తు. మా అమ్మ ఆస్పత్రిలోవుంది పని బద్దకించిందని పేమ్రీ డొక్కలో తన్నాడు దొంగఖైద పట్టుక చితక బాదివానని ప్రొప్రైటరు ఊడలగోడు ఉద్యోగం. చంపేస్తాను లంజాకొడు కుని" అని పళ్ళు కొరుకుతూ నిలువ కుండాపోయాడు. కథకుడిముఖం మళ్ళీ బాలిపోయింది

దగ్గరలో పోతున్న పదహారేళ్ల బిచ్చ గత్తెను చూచి అతని ఆశ తిరిగి చిగురిం చింది. ఆమె స్త్రీ కావటం, స్వల్ప వయస్కురాలవటంవల్ల ఏకొద్దికాలం క్రిందటో బిచ్చానికి దిగిన అనాథగా వూహించుకున్నాడు ఆమె జీవితంలో చెప్పుకోద్గ విశేషం తప్పకుండా వుంటుందని విశ్వసించాడు దగ్గరకు రమ్మని పిలిచాడు చూచి విస్మాటంగా నడిచి వచ్చింది ఆమె ముఖంపై విస్మ యంగా కదలుతున్న చిరునవ్వును చూచి ఏకగించుకున్నాడు మళ్లీ మొదటి బిచ్చగాడిని అడిగిన ప్రశ్నలే అడిగాడు.

"ఎన్నాళ్ల నుండి బిచ్చమెత్తు తున్నావ్ ?"

"జ్ఞాపకం లేదు "

"తల్లీ తండ్రీ లేరా ?"

"తండ్రి వున్నాడు"

"ఏం చేస్తాడు ?"

"బిచ్చమెత్తుతాడు"

ఆమె నవ్వుతోంది, తన తెలివితక్కు వకు కాబోలు.

"నీకు పెళ్ళి చెయ్యాలా ?

ఆమె ఇంకా నవ్వుతోంది

"పెళ్లిచేస్తే పొట్ట కెలాగ బాబూ? ఇంతికూడా మా పెళ్ళిళ్ళకు మేళాలు, తాళాలా !!

ఈమెలో విచారం మచ్చుకైనా లేనట్లుంది ఆ నవ్వుచూస్తే తనకసహ్యం ఎక్కువవుతోంది

"పెళ్లి చెయ్యకపోతే మాత్రం పొట్ట కెలాగ ?"

"ఏదో మీలాంటి ప్రభువులు ఆద కువు దేవుకుంటున్న బాలికను చూచి మిఠాయి యిస్తానని పిలిచి దగ్గరకు రాగానే లోపలికి బలంగాలాగి తలుపు వేశాడు ఆనందానికి బదులు హింసను మాత్రమే అనుభవించింది చెప్పరాని బాధ నులిమివేసింది శారీరకమైన స్త్రీ పురుష సంబంధాలు ఆవరకూడా ఆమెకు అంతకు ముందేవాడు తెలియదు ఈ గతి తుత్రితో చెప్పుకోలేక చెప్పు కుంది. ఆ శృంగారం చెదరి వడిచి "యిలా జరుగుతు దని ఎప్పుడో అనుకున్నా మన మేం చేయగలమమ్మా"అని మాత్రం అన్నాడు ఈ పదాలు ఆమెకు ఉపశాంతి కలిగించలేదు.

నాటి నుండి ఆమెకు ప్రతి పురు షుడూ ఒక్కొక్కరాక్షసుడు లాగే కనిపిస్తున్నాడు ఏళ్ళపిల్ల ఏస్థవస్తున్నాయి కాని వయసుతోబాటు సహజసిద్ధంగా ఉత్పన్న మయ్యే శారీరక మానసికమైన సున్నిత భావాలు ఆమెలో లేవు అవి బాల్యంలోనే బలిమితో కృంగదీ సందున హృదయం మొద్దుబారిపోయి ది భంగ పడ్డానే అవమానం, పరాభవం పీడించి సంఘంపై మిక్కుటమైన జుగుప్స, ఏహ్యత ఏర్పడ్డాయి ప్రస్తు తము ఆమె వున్న పరిస్థితిలోనే ఆమె కూడా వుంది సాంఘిక వ్యవస్థ అంటే ఏమిటో తెలియక పోయినా దానిపై ద్వేషం మాత్రం వుంది.

అదే విధంగా ఈబాధ చాలాసార్లు అనుభవించింది. క్రమంగా అలవాటు చెందింది ప్రతిసారి చేతిలో పడే డబ్బులు, తిండి ఫరవాలేదని పించేది క్షణికమైన ఈ పనికి ప్రతి ఫలం వుండ టము వల్ల తప్పు లేదనుకుంది క్రమంగా అందరూ దూరం చేశారు అందరూ అసహ్యించు కుంటున్నారు ఒకప్పుడు చేరదీసిన దుకాణదారుడు కనిపిస్తే కసరు తున్నాడు ఇదే ఆమె గాథ అవ కాశ చిక్కితే పొట్టకోసం ఈవిధంగా ప్రాధేయ పడుతుంది. ఇంతే ఆమెకు తెలిసింది

తల రెండు చేతుల్లో కప్పుకొని విలపిస్తున్నాడు కథకుడు ఆమె ఎప్పుడు వెళ్లిపోయిందో గమనించలేదు తన కథ ఎందుకు వ్రాయలేదో అర్థ మయి ది కలం తీసివేసి కాలవ్యవధి చాల దని సంపాదకుడికి తెలియజేశాడు అప్పుడు చూసుకున్నాడతడు బల్లమీది మరీపస్న మాయమైందని దుఃఖం పొర్లు కొచ్చింది పస్సుపోయిందని కదు, దానిలో కాసి కూడా లేదే అని

కరువు కెరకానున్న నెల్లూరు ప్రాంత ప్రజల కడగళ్లు

నెల్లూరుజిల్లా పడమరప్రాంతము కొండలమయం పటు ఉత్తర మాత్రము ప్రధానంగా భావులపై ఆధారపడి వ్యవసాయము జరుగుతుంది అన్ని సక్రమముగా వుంటేనే బొటా బొటిగా తిండికి జరుగుట కష్టము

గత మూడుసంవత్సరముల నుంచి వర్షాలు లేనందువల్ల మెట్టపైర్లు సంపూ ర్ణముగా పండకపోయినా తోటలు కొద్దిగా పండేవి మూడుసంవత్సరముల నుంచి వర్షాలు లేకపోవడమువలన బావుల్లో యీసంవత్సరం పూర్తిగా నీటికొరతయేర్పడి మెట్టపైర్లు తోటపైర్లు కూడా పండలేదు యీ కరువుపరిస్థితిని జిల్లాకలెక్టరు ప్రభుత్వము దృష్టికి తెచ్చి పెద్ద ఆందోళన సాగించిన ఫలితంగా ప్రభుత్వం శిస్తురెమిషన్ యివ్వటము, కొన్ని గంజికేంద్రాలు యేర్పాటు చేయడము, కొన్ని కరువుపనులు ప్రారం భిస్తామని చెప్పడము జరిగింది అప్పటికి డివిజన్ వ్యాపితముగా వలసపోవుట ప్రారంభమైంది

జూన్ నెలలో పెద్దవర్షములవల్ల కొన్ని పెద్దపట్టాలు, పన్నజీవాలు చచ్చి పోవుట, చెరువులు తెగటం, యిండ్లు పడిపోవుట, కలిగినప్పటికి మొత్తంమీద ప్రజలు సంతోషించారు

చాలా గ్రామాల్లో తోట పైర్లు సజ్జ నాటారు అప్పటికంటా ఆదును కానందున ఏ పాతిభాగమో తప్ప, మెట్టపైర్లు వేయలేదు

కానీ ఆ వర్షము తర్వాత మరల వర్షాలు లేవు, బావుల్లో నీరు లేక సజ్జ పైర్లు ఎండి పోతున్నాయి మెట్టపైర్లు యింత వరకు వేయలేదు. పనులులేవు, గింజలులేవు' తిండిలేదు గ్రామాల్లో కూలీలు సాధారణ రైతాంగం అలో లక్షణాయని అల్లాడు తున్నారు ఉదా హరణకు కొన్ని గ్రామాల పరిస్థితులు యీ క్రింద యిస్తాను.

గ్రామాల పరిస్థితులు

కనిగిరి తాలూకాలో యేరువారిపల్లె గ్రామములో తోటలంతా సజ్జపైర్లు వేశారు. రైతాంగము కష్టించి పని చేశారు పిత్తనాలు పెట్టారు పెట్టారు రక్తము ధారపోసి పాతాళములోవుంటే నీటిని తోడారు. కానీ పైర్లు పాట్టకు వచ్చే సమయంలో బావుల్లో నీటిమట్టత పూర్తిగా దోర్పడింది కొన్ని బావుల్లో కలిర్లుమాత్రమేవారు కొన్నిటిలో 4 సెంట్లు 8 సెంట్లు భూమిమాత్రమే పారుదల అవుతుంది

ఈ గ్రామములోని మిట్టబావి, పాత బావి, కొత్తబావి, అచ్చుబాండ్లబావి, ముదారి బాండ్లబావి మీదకలైనవాటిలో పూర్తిగా నీరులేదు యీ బావుల క్రింద వేసిన పైర్లు వృథాగా పోతుంది ఒక్క మేడం లక్ష్మయ్యగారి బావి క్రిందనే యు॥ 24 యకరముల తోట భూమి యున్నది ప్రస్తుతం దానిక్రింద కొన్ని సెంట్లు భూమికి కూడా నీరు దొరకటములేదంటే పరిస్థి తులు అర్థంచేసుకోవచ్చు, మెట్టపైర్లు అయిదిటు, ఒక్కచోటుకూడా వెయ్య లేదు. ఆ వేసినది కూడా వర్షాలు లేక ఎండిపోతున్నది. యిచ్చట వర్షాలు కురిసిన, మెట్టపైర్లకు అరుకుపోతుంది. పూర్వపు పంటలులేనందువల్ల గింజలులేక పోయాయి ప్రస్తుత పంటపండుతుందని ఆశలేక రైతు, కుమిలిపోతున్నాడు గ్రామములో నీరులేక పూరి బయట ఎంతో దూరమునుంచి నీళ్ళు తెచ్చు కుంటూ వున్నారు గ్రామంలో వుండే కూలీలు ముఖ్యంగా హరిజనులు క్రైస్త వులు, నిజంగా పస్తులు పండుకుంటూ వున్నారు. పనులు లేవు. అప్పులు పుట్టుటలేదు రైతులకే లేనందున కూలీ లకు బదుళ్ళు, దొరకే సరుస్యేలేదు వీరికిపస్తులుండుటతప్ప వేరుమార్గంలేదు ఈ పల్లె స్కూలు టీచర్లు మాత్రం, ఆ కొద్ది జీతంతోనే రెండు పూటలు గడుపుకుంటున్నారు పుదహరణకు ఈ పల్లెలో కేసారపు కొండయ్య (10 మంది గల కుటుంబము) వారం రోజుల నుంచి తిండిలేక బాధపడుచుంటే, ఒక రైతు చూడలేక మిరపకాయలు క్రయించు కొని, రెండుమానెకలుగింజుఇచ్చాడు ఇదే రకంగా కలిగండ్ల ఫిర్కాలో కొండవెంబడి గ్రామాల పరిస్థితి మరీ ఘోరంగా వుంది. ఈ గ్రామాల ప్రజలు, ఒకపూట బొగ్గిఆకు, గుల్లాకు తెచ్చుకొని తింటున్నారు గుర్రుళ్ళ కర్ర గ్రామంలో ముగ్గురు రైతులకు గింజలున్నాయి తక్కిన రైతులు ఒకపూట తింటున్నారంటే, ఆ కర్ర పడనవసరంలేదు యిక కూలీలపరిస్థితి చెప్పనవసరమేలేదుగదా! పూలికుంట్ల గ్రామంలో కొంత పెద లింగారెడ్డి కుటుంబం 30 మంది వున్నారు 2 అరకల నేద్యం 800 రూ. గింజలు కొన్నాడు. ఇంకా 600 రూ గింజలు కావాలి డబ్బులేకు ఏమి చేయుటకు తోచడంలేదు ఒకపూట బొగ్గాకు, గుల్లాకు తిన్నా కాలం గడ వడంలేదు తాలూకాలో ఏ గ్రామం తీసుకున్నా ఇదే పరిస్థితి పొదిలి తాలూకాలో పరిస్థితి యింతే నాగం పల్లె గ్రామంలో గత 3 సం॥నుంచి వర్షములు లేనందువల్ల కురిసిన పెద్ద వానలవల్ల కూడా బావులలోకి తగిన నీరు రాలేదు. ఏ కొంత భూమిలోనో సజ్జవైరు వేసారు దానికి కూడా నీరు లేదు మెట్టవైరు వేయలేదు. చినమన గొండంగ్రామములో చెరువుక్రింద కొండ భూమిలో సజ్జవేసారు ఆ చెరువుకూడ ఎండిపోయింది సజ్జ ఎండిపోయేస్థితికి వున్నది. ఈ ప్రాంతం తువ్వభూములు. ఎచ్చటుట్టిన, తువ్వ (యెర్రటి దుమ్ము) గాలికి ఎగురుతుంది తుమ్మగుంట అనే గ్రామంలో బొమ్మిరెడ్డి యల్లకుందా అనే రైతు అరమైలు దూరములో నున్న గంజికేంద్రములోకి వెళ్ళుకు న్నాడు

దరిశి తాలూకాకూడ యిదే పరిస్థి లో వున్నది అయితే తూర్పు తాలూ కాల్లో, కొన్ని గ్రామాలలో ఎర్ర జొన్న కోతకు వొస్తోంది. కాని తక్కిన తాలూకా పరిస్థితి హీనంగా వుంది వైకుంఠపురం గ్రామంలో కొందరు రైతులు తమ యిండ్లపై వొప్పగడులకు వేశారు. మిగిలిన దూలాలు, వాసములు కట్టెలుగా అమ్మకొని పొట్ట పోసుకుంటూన్నా రంటే కరువు తీవ్రత అర్థంచేసుకో వొచ్చు' గుడిపాడు, గంగదేవిపల్లె నుంచి కొందరు రైతులు ఆర్. డి ఓ తో తమ కష్టాలు చెప్పుకోవడానికి వొస్తూ దారిలో యిద్దరు మృతిచెంది పడిపోయారు

నశించిన వృత్తులు

ఈ వాలుగు తాలూకాలలో ఉద హరణ పూర్వకముగా గ్రామసీమలలో రైతాంగం కూలీలపరిస్థితి యింతప్రమాద పరిస్థితులలోవుందో అర్థంచేసుకోవచ్చు చేనేత పారిశ్రామికుల పరిస్థితి మరి అధ్వాన్నంగావున్నది రైతులు పూర్వం మాదిరిగా నేయించు కొనే స్థితిలో లేరు. ముఖ్యంగా కనిగిరి, పొదిలితాలూకాలలో ఖద్దరు పరిశ్రమ, జాస్తిగా యున్నది కానీ ప్రభుత్వం లైసెన్సధతి అమలుపెట్టక పూర్వం ఒక్క కనిగిరితాలూకాలలో షుమారు 500 మంది ఖద్దరు వర్తకులు వుండేవారు. అప్పుడు తాను ఒకటికి కూలి రు 9 లు యిచ్చేవారు అనేక మందికి వ్యాపారం జరిగేది. వృత్తి జాస్తిగావటంవలన చేనేత పారిశ్రామికు లకు కూలిపని వుండేది, ప్రస్తుతం పని లేదు కొద్దిగా వున్నా తాను ఒకటికి 4-8-0 కూలి యిస్తూ వున్నారు కుటుంబభుంతా కలిసి పనిచేస్తే యిది వరకు వీళ నూలువడికితే కూలి రు 7 లు యిచ్చేవారు. వీళ నూలు వడుకుటకు 15 రోజులు పూర్తిగా పట్టును ప్రస్తు తము నూలు వడుకుటకు యివ్వటంలేదు యిచ్చిన కూలి వీళ 1కి రు 8 లు ఇస్తూ వున్నారు ఖద్దరు పరిశ్రమ యీ దుస్థితి వల్ల చేనేత పారిశ్రామిక కుటుంబాలే గాక అనేకమంది యితర కూలీలకు కూడా వృత్తులుపోయాయి. అ హీన మైన కూలికైనా యీనాడు పనులు లేవు. చేనేత పారిశ్రామికులు పనిలేక తిండిలేక గోళ్ళు గిల్లుకుంటూ యేమి దరిదోచక గోడలవెంబడి కూర్చుంటు న్నారు

దీరంగ్రోలు దుష్పలితం

కంట్రోలు తీసివేయటము, గింజలు లేకపోవటము,ధరలుకూడా పెరిగాయి. రాగులు 112 శేర్లుగల బస్తారు 44 లు (శేరు 13 0-7-0), జొన్నలు శేరు 13

(మిగతా 6వ పేజీలో)

'కాఫిలా' లో అశోక్‌కుమార్ నళినిజయవంత్

గేయం

సందేశం

యమ్. నాగేశ్వరరావు

ఝుళఝుళ ధ్వనులలో
ఫెళఫెళార్భటులలో
తెలుగు వెలుగుల జోరు
కళల గులికెడివాలు

పులకించి చలియించెరా
మెలకువను తిలకింపరా
విజయనగరము హంపి
యెల్లోర క్షేత్రాల
అమరావతీ స్థూప
నాగార్జునుని కొండ
శిల్పమ్ము నర్తించెరా
స్నిగ్ధవైదగ్ధ్యములతో
రాయలేలినవాడు
రత్నాల పంటయై
రత్నగర్భమ్మగుచు
ప్రాభవమ్మొసగంగ
భద్రముద్రల వెలిగెరా
నిద్ర మాంద్యమ్మేలరా
గోదావరీ కృష్ణ
మాదారి కావేరి
తుంగభద్రా నదుల
పొంగిపారలిన సీమ
సస్యశ్యామల ధాత్రిరా
ఝరిభృతా నిలయమ్మురా
క్షేత్రయ్య జావళీ
త్యాగయ్య కృతరాగ
గోపయ్య మృదుకంఠ
నాదాల విపిల్లి
తెలుగు సంగీతమ్మురా
దెసలలో వెల్లివిరిసెనురా
తిక్కన్న కలములో
పోతన్న కృతులలో
పెద్దన్న కవితలో
వేమన్న వెందిరో
సాహితీ సతి మిలితమై
ఆంధ్ర కావ్యములొరసెనూ

నాగమ్మ ధీయుక్తి
రుద్రమాంబా శక్తి
మాంచాల పతిభక్తి
మొల్లమాంబా రక్తి

కార్యశూరత జూపెరా
ధుర్యసంధిస్తముగా
బాలచంద్రుని ఖడ్గ
ప్రబల చంక్రమణమ్ము
ఖడ్గన్న కరవాల
గళగళ ఝుళులలో
రాగరంజిత కాంతులన
రణరావములు మొరసెరా
ముక్కోటి ఆంధ్రులకు
ముసుపు సూపిన సీమ
ముగ్ధ కల్యాణమ్ము
పొదుగైన నీ భూమి
ఆంధ్రరాష్ట్రమ్మేదిరా
అంఘడవుగా నుంటివా
కల్యాణవంతమై
కలుము తెల్లనుగలిగి
కలనాళ్ళ వెలలేని
ఖ్యాతినందిన భూమి
దివిజ గజరన్నిభముగా
అవసరము గుర్తెరగవూ
సౌభాగ్య వర్ధిత
సౌఖ్య సంపదలంది
నీ రాష్ట్ర మార్దించి
స్వారాజ్యమును పొంది
తోటి రాష్ట్రములందునా
మేటివై వర్ధిల్లరా
కలతలన్నీ బాసి
కక్షలన్నీ వీడి
కంటకాదుల ద్రోసి
కార్యసాధన జూపి
ఘనుడవై భాసిల్లరా
ఖ్యాతి కన్యయై వలచునూ.

గేయం

గుండెల చప్పుడు

వి. రామకృష్ణరావు

పొగలై సెగలై చెలరేగినవి
మానవ జీవన బాధల మంటలు
చరిత్రలో కఠోరంగా నిలిచినవి
ధరిత్రీ పాలకుల విషకార్పణ్యం
అధికారులపటు దౌర్జన్యముల
చితికిన బ్రతుకుల సంగతి—
నరహంతకు సాచిన నెత్తుటి
కరవాలపు రణభీభత్సములో
పడిపోయిన జీవుల నిష్కృతి—
ఈ బాధలతో మండిన
గుండెల ధ్వని
చరిత్రపుటలవినిపించదు ఇప్పుడు!
జనుల నెత్తుటి సిరాతో
రచియించిన రాజ్యాంగపుచట్టం
ఆకలితో మాడేవారికి
అందించే దెప్పుడు అన్నం ?

గోళించలానచీకటి కూటమిలో
కొన ఊపిరి జీవపు పోడిమితో
ప్రజానీకపు అభ్యుదయంకోసం
పరిశోధన చేసే శాస్త్రజ్ఞుల
నూతనవిషయాలకుఫలమెప్పుడు
నీజరూ ఆంటూ నీ, ఆక్టెవియన్
అలెగ్జాండరూ, పోంప్, డరయిస్
సెన్నాఛరీబు – నెబుఛడ్నేజార్
కైజూరులు చూపిం రిమ్యాజార్
పాలనలో బలియై పోయిన
బాధామయ జీవన గాథలు
చరిత్రలో కనిపించనీ యిపుడు
అధికారపు అడక త్రైరబడి
నలిగిన గుండెల మూలుగు
వినిపించనీ ఇపుడు